WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

26-12-2024



# భట్టన్న బాటలో.. కాంగ్రెస్‌లో భారీ చేరికలు

మధిరలో కారుకు బైబై

కాంగ్రెస్ కు జైజై

మధిర, మహా



02



04

## మణుగూరు ఓసి విస్తరణ సాధ్యమేనా..?

- గ్రామ సభ నిర్వహించి ఏడాది కావోస్తున్న పూర్తికాని సర్వే..
- పరిహారం, పని కల్పిస్తేనే భూములు ఇస్తాం అంటున్న రైతులు
- ముందుకు సాగాని విస్తరణ పనులు..
- అంతరించిపోనున్న బొగ్గు నిల్వలు

మణుగూరు, మహా



# శాంతి సందేశం ఆదర్శం

## క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి కృషి

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఏసుక్రీస్తు బోధలు సర్వమానవాళికి మార్గదర్శ మన్నారు. శాంతిదూత ఇచ్చిన సందేశం అందరికీ ఆదర్శమన్నారు. క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

ఖమ్మం, మహా



03



శాంతియుత లోక నిర్మాణం కోసం

## కృషి చేద్దాం

ప్రజల మధ్య చిచ్చుపెట్టే అసాంఘిక శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలి...

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

03

# భట్టన్న బాటలో..

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు.. మధిరలో కారుకు బైబై.. కాంగ్రెస్‌కు జైజై





**మధిర, డిసెంబర్ 25, మహా:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు బుధవారం మధిరలో జరిగిన కార్యక్రమంలో పి ఆర్ టి యు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు బోయపాటి వెంకటేశ్వరరావు జగన్నాథ చారి 15వ వార్డు టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జేవి రెడ్డి టిఆర్ఎస్ పార్టీ పదో వార్డు ఇంచార్జ్ ఎల్వీ రెడ్డి 9వ వార్డు ఇంచార్జ్ సోషల్ మీడియా కన్వీనర్ వినోద్ వీరితోపాటు టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు వాల్మీకి పండు తదితరులు బట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజుకు రోజు కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా అనిల్ కుమార్ నెహ్రూ కోన ధని కుమార్ పారుపల్లి విజయ్ కుమార్ రంగ శ్రీనివాసరావు శీలం వెంకటరెడ్డి తన్నీరు రామకృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్, బిషప్ లు మంత్రికి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, సహనం, శాంతి, త్యాగం, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని లోక రక్షకుడు యేసు ప్రభువు అందించిన మహోన్నతమైన సందేశం అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు చల్లని చూపు ప్రజల మీద ఉండాలని, అందరూ బాగుండాలని, ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలు అందించేలా శక్తినివ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్రిస్టియన్ మైనారిటీ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, క్రిస్టియన్ మైనారిటీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ ప్రారంభం

**వైరా , డిసెంబరు 25, మహా:** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, "నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, ప్రపంచం మొత్తం సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి ఉందని" పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెట్వర్క్ ప్రాంతీయ అభివృద్ధికి కీలకపాత్ర పోషించనుందని, ప్రజలు త్వరితగతిన ఇంటర్నెట్ సేవలు పొందేందుకు ఈ ఫైబర్ నెట్వర్క్ చాలా సహాయకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో, వైరా మున్సిపల్ చైర్మన్ జయపాల్, ఎయిర్టెల్ ఎక్స్ట్రీమ్



ఫైబర్ నెట్వర్క్ మేనేజర్ రాకేష్ కుమార్, టీం లీడర్ ఆంజనేయులు, టెక్నికల్ మేనేజర్ అజయ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ సుడిగాలి సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, ధర్నా రాజశేఖర్, చెరుకూరి చలపతి, సురేందర్, ప్రదీప్, పమ్మి అశోక్, బోళ్ల గంగారావు, పొదిలి హరినాథ్, సూరంపల్లి రామారావు, రాంపుడి రోశయ్య, కోసూరు శీను, కొల్లి రమేష్, పనితి శీను తదితరులు పాల్గొన్నారు.

## జగదీప్ ధనఖడ్‌కు ఘన స్వాగతం



**ఖమ్మం, డిసెంబరు 25, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. తెలంగాణలో రెండు రోజుల పర్యటనకు గాను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ తన సతీమణి సుధేష్ ధనఖడ్ తో కలిసి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు కే. ఆర్. సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావులతో కలిసి విమానాశ్రయంలో పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి ఉప రాష్ట్రపతి ధనఖడ్ కు ఘన స్వాగతం పలికారు.

## చర్చిలకు కేక్ లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ డిసెంబర్ 25 (మహా న్యూస్) :** సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేసిన క్రిస్టమస్ కేకులు, స్వీట్లను బుధవారం తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. గ్రామంలో ఉన్న మూడు చర్చీ లకు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబుల సీతారామిరెడ్డి, బండి బాలశౌరి ఆధ్వర్యంలో కేకులను పాస్టర్లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పంపిణీ చేసిన ఈ కేకులను క్రైస్తవ సోదరులకు అందించినట్లు తెలిపారు.

# శాంతి సందేశం ఆదర్శం

## క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి కృషి



**ఖమ్మం, డిసెంబర్ 25:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగామంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు బోధలు సర్వమానవాళికి మార్గదర్శమన్నారు. శాంతిదూత ఇచ్చిన సందేశం అందరికీ ఆదర్శమన్నారు. క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్, బిషప్ లు మంత్రికి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, సహనం, శాంతి, త్యాగం, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని లోక రక్షకుడు యేసు ప్రభువు అందించిన మహోన్నతమైన సందేశం అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు చల్లని చూపు ప్రజల మీద ఉండాలని, అందరూ బాగుండాలని, ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలు అందించేలా శక్తినివ్వాలని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్రిస్టియన్ మైనారిటీ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, క్రిస్టియన్ మైనారిటీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత లోక నిర్మాణంకోసం కృషి చేద్దాం

**కొత్తగూడెం డిసెంబర్ 25 మహా:** అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని, అయన ఆశించిన లోక నిర్మాణంకోసం అందరూ పాటుపడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధవారం కొత్తగూడెం లో గల పలు చర్చ లు సీఎస్ఐ, ఆర్సిఎమ్, బెతానీయ, పెంతికోస్తు తదితర చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకు కట్ చేసి క్రైస్తవ కుటుంబాలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడం కోసమేనని ,పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతా లకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు కంచర్ల జమలయ్య, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు యాకూబ్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజపేయ్ శత జయంతి వేడుకలు

**పాలేరు, డిసెంబర్ 25,మహా:** కూసుమంచి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యారు. మధ్యలో 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. బీజేపీ మండల ప్రధానకార్యదర్శి నరేష్, యూవమోర్చ మహేందర్ నాయక్, శంకర్, చింటూ, వెంకన్న పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
26-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# మణుగూరు ఓసీ విస్తరణ సాధ్యమేనా?

## గ్రామ సభ నిర్వహించి ఏడాది కావోస్తున్న పూర్తికాని సర్వే..

**మణుగూరు, డిసెంబర్ 25 మహా :** బొగ్గు గనులతో ఘనమైన చరిత్ర కలిగిన మణుగూరు ఏరియా ఉత్పత్తి లోను సింగరేణి కే తలమానికంగా నిలుస్తుంది. సింగరేణి కి అత్యంత లాభాలను అందించడంలో ఇక్కడి ఓసి– 2, ఓసి – 4 గనులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రెండు గనుల నుండి ఏడాదికి 104.50 బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. 2016లో ఏర్పడిన మణుగూరు ఓసీ గని జీవిత కాలం పదేళ్ళు. ప్రస్తుతం ఏడాదికి 21 లక్షల టన్నుల బొగ్గుని వెలికి తీస్తున్నారు. గని జీవితకాలం మరో మూడేళ్లే ఉండటంతో, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా గనిని విస్తరించాల్సి వస్తోంది.

### పరిహారం, పని కల్పిస్తేనే..

గని విస్తరణకు కావాల్సిన భూమిని సేకరించే క్రమంలో నిర్వాసితులు తమకు ఉద్యోగం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని కోరుతున్నారు. ఈ రెండు డిమాండ్ల పై ప్రభుత్వం నుంచి స్పందన లేదు. జిల్లా ఉన్నతాధికారులు రెండు పర్యాయాలు సింగరేణి అధికారులతో సమావేశం నిర్వహించారు. నిర్వాసితులడిమాండ్లను నెరవేర్చని పక్షంలో భూసేకరణ ప్రక్రియ సజావుగా సాగే అవకాశమే లేదు. గని విస్తరణతో 450 మంది నిర్వాసితులుగా మారనున్నారు. వీరందరూ వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నావారు. తమకు సింగరేణి సంస్థ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.

### ముందుకు సాగాని పనులు

ఓసీ విస్తరణ పనులు ప్రస్తుతం అనుమతుల దశలలో ఉన్నాయి. దీనిపై పూర్తిస్థాయిలో అధికారుల నుండి స్పష్టత రావాల్సి ఉంది. ఓసీ విస్తరణ జరిగితేనే ఏరియాలో సింగరేణి ఉనికి ఉంటుంది. లేదంటే గత ఉనికిని కోల్పోవాల్సి వస్తుంది. కానీ సింగరేణి అధికారులు మాత్రం ప్రజలు సహకరిస్తేనే ఓసి విస్తరణ పనులు ముందుకు సాగుతాయని తెలపడం గమనార్హం. మరోవైపు ఓసి విస్తరణతో ప్రత్యక్షంగా, పరోక్షంగా లభించనున్న ఉపాది కోసం కార్మిక, కార్మికేతర కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి.

### మణుగూరు ఓసి విస్తరణ సాధ్యమేనా?

గని విస్తరణకు ఎంత భూమి కావాలో సింగరేణి అధికారులు అంచనా వేసి ప్రణాళికలను సిద్ధం చేసారు. మణుగూరు ఓసీ గని విస్తరణకు రామానుజవరం, తిర్లాపురం రెవెన్యూ గ్రామాల్లో 818 ఎకరాలను ప్రభుత్వం సేకరించనుంది. గత మార్చి నెలలో రెండు పర్యాయాలు గ్రామసభలు జరగ్గా భూసేకరణను నిర్వాసితులు ఒప్పించలేకపోయారు. మళ్లీ గ్రామసభల నిర్వహణకు ప్రభుత్వం సింగరేణి అధికారులు చేపట్టలేదు. నిర్వాసితుల డిమాండ్ల పైనా స్పందించటం లేదు. మరోవైపు మణుగూరు ఓపెన్ కాస్ట్ గని విస్తరణ కోసం సింగరేణి అధికారులు గత కొన్నాళ్లుగా చేపట్టిన భూ సేకరణ ప్రయత్నాలకు ముందడుగు పడటం లేదు. ఇప్పట్లో ఓసి విస్తరణ సాధ్యమేనా అనే అభిప్రాయం అటు కార్మికుల లోను, ఇటు ప్రజల్లోనూ వినిపిస్తున్నాయి.

### ఏడాది కావోస్తున్న పూర్తికాని సర్వే..

మణుగూరు ఓసీ గని జీవితకాలం గడువు మరో ఏడాదిన్నర మాత్రమే ఉంది. అప్పటిలోగా గని విస్తరణకు కావాల్సిన భూమిని సేకరించే పనులు పూర్తిచేయాలి. ఈ నేపథ్యంలో మరో 15 ఏళ్ల వరకు బొగ్గును ఉత్పత్తి చేసేలా మణుగూరు ఓసీ గనిని విస్తరించేందుకు సింగరేణి ప్రయత్నాలు చేపట్టింది. భూ సేకరణ కోసం గ్రామ సభలు నిర్వహించి ఏడాది గడుస్తున్న భూ సేకరణలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. దీంతో విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. ఓసి భూసేకరణలో జరుగుతున్న జాప్యంతో భవిష్యత్తులో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యంపై తీవ్ర ప్రభావం పడనుంది.



FOLLOW: @ANNTELUGU
26-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# నేడు సిపిఐ ప్రదర్శన

## సభ హాజరుకానున్న కూనంనేని.. తోర్నాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు

**ఖమ్మం సిటి , డిసెంబర్ 25, మహా:** భారత కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భాసభ గురువారం ఉదయం జరుగనున్నది. ఆవిర్భాదినోత్సావాన్ని పురస్కరించుకొని ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా వంద మంది రెడ్ ర్ట్ వాలంటీర్లు అరుణ పతాకాలతో ప్రదర్శన ముందుబాగాన నిలువనున్నారు. పాత కలెక్టరేట్ నుంచి ప్రారంభమయ్యే ప్రదర్శనలో రెడ్ షర్ట్వలంటీర్ల తరువాత డప్పు, కోలాట నృత్యాలు కార్యకర్తల ప్రదర్శన సాగనున్నది. భక్తరామదాసు కళాక్షేత్రం సభను నిర్వహించనున్నారు. ఈ సభలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పశ్యపద్మ, బాగం హేమంతరావు తదితరులు పాల్గొననున్నట్లు సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సభ ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలో తోర్నాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే జిల్లా వ్యాపితంగా సభలు, సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. 99 ఏళ్ళ సుదీర్ఘ చరిత్రకలిగిన భారత కమ్యూనిస్టుపార్టీ వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా సుదీర్ఘ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజెప్పేందుకు ఏడాది పొడవునా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని




తెలిపారు. గురువారం జరిగే ప్రదర్శనలో 5 వేల మంద ప్రజలు పాల్గొననున్నారని సురేష్ తెలిపారు. ప్రజాఉద్య చుక్కానిగా ఉన్న సి.పి.ఐ ప్రజా సమస్యలపై పోరాటంలో ముందు వరుసలో నిలిచిందని పాలకుల విధానాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల పురోగమనం తప్పదని సురేష్ తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటాలి

## మంత్రి పొంగులేటి

**ఖమ్మం , డిసెంబరు25, మహా.:** పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కె. అనిత అనే విద్యార్థిని సీఎం కప్ పోటీల్లో భాగంగా ఇటీవల ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన పుట్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విషయం విధితమే. ఈ సందర్భంగా అనితను అభినందిస్తూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తన నియోజకవర్గానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పుట్ బాల్ పోటీల్లోనూ అనిత సత్తా చాటి పాలేరు నియోజకవర్గానికి, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.



# బాలపేటలో క్రిస్టమస్ వేడుకలు

## గ్రామంలో పలు చర్చిల్లో సండ్ర పంపిణీ చేసిన స్వీట్లు అందజేత

**తల్లాడ డిసెంబర్ 25, మహా న్యూస్:** తల్లాడ మండలం బాలపేట గ్రామంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వ మానవాళికి రక్షణ దినం, ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన బాటలో నడవాలని ప్రతి ఒక్కరి యెడల ప్రేమ పూర్వక విధానంలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అనంతరం అన్నారుగూడెం పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి చర్చిలలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేసిన సీట్ బాక్సులు, క్రిస్టమస్ విషెస్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల పేట గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,ఉప సర్పంచ్ పూర్ణ కంటి



వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, ఆ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖా ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్,ఆ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఇస్నపల్లి పిచ్చయ్య,బాలపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జెల మోహన్ రావు,చిట్టెం నరసింహారావు,ఆ పార్టీ యువజన నాయకులు జి.మోసే,వెస్లీజియాస్ , గురవయ్య, గొడ్ల వెంకటేశ్వర్లు,బొల్లెపోగు కృష్ణ,వీరయ్య పాల్గొన్నారు...

# దేశంలో మౌళిక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత వాజ్ పేయిది




**నేలకొండపల్లి, డిసెంబర్ 25 మహా:** దేశంలో మౌళిక సంస్కరణలు అప్పటి ప్రధాన మంత్రి ఏబీ వాజ్పేయ్ తీసుకొచ్చారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం పాపారావు అన్నారు. మండల కేంద్రంలో వాజ్పేయ్ శత జయంతి ని బుధవారం నిర్వహించారు. చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... నేటి తరం కు యువత కు ఆదర్శమని అన్నారు. విదేశీ పెట్టుబడులను ప్రోత్సాహించారని అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక మార్పులు తీసుకొచ్చి అభివృద్ధి వైపు నడిపించిన ఘనత ఆయన కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, భువనాసి దుర్గారావు, షేక్ షర్ఫుద్దీన్, కృష్ణారావు, సయ్యద్ మోహినుద్దీన్, గోవిందరావు, వెంకటరమణ, గెల్లా సాయి, కాళంగి వెంకటేశ్వర్లు, –హర్షకుమార్, భూలక్ష్మి, సతీష్, విజయ్, రమేష్, వెంకటరెడ్డి, పిట్టల. సూరిబాబు. తేజావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క

మధిర, డిసెంబర్ 25, మహా: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మాత్యులు మధిర శాసనసభ్యులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని బయ్యారం గ్రామంలోని పురాతన ప్రసిద్ధిగాంచిన చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తెల్లవారుజామున జరిగే ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగను నిర్వహించుకోవాలన్నారు క్రీస్తు చూపిన శాంతి ప్రేమ సహృదయ భావాన్ని కలిగి ఉండి ప్రతి ఒక్కరు క్రీస్తు మార్గంలో పయనిస్తూ అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల



ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుందని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ బలపరచాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చి పాస్టర్స్ మరియు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నేలకొండపల్లి, డిసెంబర్ 25 మహా: మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో తెల్లవారు జాము నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. మండలం లోని మంగాపురంతండా లో జరిగిన కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, బోయిన వేణు, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చెరువుమాధారంలోని జరిగిన వేడుకలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, గొలుసు రవి, మరికంటి రేణుబాబు తదితరులు పాల్గొన్నారు. చర్చిలలో పాస్టర్లు క్రీస్తు జననం సందేశం ను వినిపించారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలలో అంగరంగ వైభవంగా వేడుకలను చేపట్టారు.





## ఎన్నికల హామీలను అమలు చేయాలి

నేలకొండపల్లి, డిసెంబర్ 25 మహా: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. మండలం లోని ముజ్జుగూడెం లో బుధవారం బొడ్డు ఆనందరావు 20 వ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...2004 హత్య కు గురైన ఆనందరావు గ్రామాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై పాలకులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ ఖాజామోహినుద్దీన్, నూకల రామయ్య, బొడ్డు బాబు, వెంకటేష్, నాగుల్మీరా తదితరులు పాల్గొన్నారు..

## బట్టి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్లో చేరిక



మధిర, డిసెంబర్ 25, మహా: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యం లో బుధవారం టిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు బుధవారం మధిరలో జరిగిన కార్యక్రమంలో పి ఆర్ టి యు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు బోయపాటి వెంకటేశ్వరరావు జగన్నాథ చారి 15వ వార్డు టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జేవి రెడ్డి టిఆర్ఎస్ పార్టీ పదో వార్డు ఇంచార్జ్ ఎల్వీ రెడ్డి 9వ వార్డు ఇంచార్జ్ సోషల్ మీడియా కన్వీనర్ వినోద్ వీరితోపాటు టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు వాల్మీకి పండు తదితరులు బట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజుకు రోజు కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా అనిల్ కుమార్ నెహ్రూ కోన ధని కుమార్ పారుపల్లి విజయ్ కుమార్ రంగ శ్రీనివాసరావు శీలం వెంకటరెడ్డి తన్నీరు రామకృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

FOLLOW: @ANNTELUGU
26-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రపంచ శాంతి దూత జీసస్

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్




**ఖమ్మం సిటి, డిసెంబర్ 25, మహా:** మానవాళికి జీసస్ ఇచ్చిన సందేశాలు, బోధనలు ప్రస్తుత మానవ జీవనానికి ఎంతో అవసరమని, డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. క్రిస్టమస్ సందర్భంగా పలు చర్చిలలో జరిగిన ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని మల్లి బాబు యాదవ్ కేక్ కట్ చేసి మత విశ్వాసకులకు క్రిస్టమస్ శు భాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో సత్యం శాంతి అహింస విధానాలతో ప్రపంచం శాంతివంతంగా ఉంటుందని, పరమత సహనం పాటించాలని, క్రీస్తు చేసిన బోధనలు ప్రపంచశాంతికి ఆదర్శ మార్గమని, మల్లి బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, పాస్టర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల ఏసోబు, సామేలు మంజుల ప్రీతి, గుండ్ల చిరంజీవి, సునీల్, ఆదూరి శ్రీను మోదుగు ఆనందరావు, గుండ్ల వెంకటరత్నం, మోదుగు సుధాకర్, ఆ దూరి రాంబాయి, దయామణి, మరియు మత విశ్వాసకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సమీకృత నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**వైరా, డిసెంబర్ 25, మహా:** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలోని అసంపూర్తిగా నిలిచిపోయిన సమీకృత నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ పై పర్యటన నిర్వహించారు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, గిరిజన భవనం ప్రాంగణంలో పర్యటించి, ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానిక అధికారులతో చర్చించారు. ఈ సమీకృత నాన్ వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఈ ప్రాజెక్టు కొంతకాలం క్రితమే ప్రారంభించబడింది. అయితే, పలు కారణాల వల్ల కాంప్లెక్స్ నిర్మాణం అశేషంగా నిలిచిపోయింది. ఈ పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే, నిర్మాణ పనుల పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యేలా కృషి చేయాల్సిన అవసరం పై స్పష్టత ఇచ్చారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు క్రమంగా పరిష్కారాలు కనుగొనాలని పువ్వాళ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎం.పి. సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి



**పాలేరు.డిసెంబరు25, మహా:** పాలేరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, ఎదులాపురం, గుదిమళ్ళ, కొండాపురం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో, తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ లు దయాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో వావ్ ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో రామసహాయం అరవింద్ రెడ్డి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, డిసెంబర్ 25: మహా:** క్రీస్తు పుట్టుక పర్వదినాన క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ వేడుకల్లో భాగంగా నిర్వహించే ప్రార్థనలో నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా.రాగమయి దయానంద్, మట్టా. దయానంద్ విజయ్ కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు చర్చిలకు హాజరై సంఘస్తులకు క్రిస్మస్ కేక్ బహుకరించి ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి అదృష్టాన్ని ప్రసాదించిన దేవాతి దేవునికి,నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మనిషి కృషికి దైవ అనుగ్రహం ఉంటేనే ఏదైనా సాధ్యమని దైవ అనుగ్రహానికి భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజించాలని సూచించారు. అనంతరం సంఘస్తులు శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించారు.

# క్రిస్మస్ సందర్భంగా వలస కూలీలకు వస్త్రాలు పంపిణీ



**ఖమ్మం సిటి, డిసెంబర్ 25, మహా:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ క్రీస్తు కృప ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థన మందిర వ్యవస్థాపకులు, ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు చేతుల మీదుగా మహారాష్ట్ర నుంచి వలస కూలీలకు క్రీస్తు పుట్టిన జన్మదినం సందర్భంగా వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులకు, యువతకు, యువతురాలలకు సుమారు 100 మందికి ఈ వస్త్రాలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాతులు సుధాకర్, మాజీ సర్పంచి చల్ల పుల్లయ్య, బలంతు లాలయ, రామారావు, అన్న పోగు నరేష్, మంద అరవింద్, రేబుక, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీబీసీ మైనర్ కాలువకు మరమత్తులు చేపట్టాలి



**బోనకల్ , డిసెంబరు 25, మహా:** బీబీసీ మైనర్ కాలువకు మరమ్మత్తులు చేపట్టాలని, వృధాగా పోతున్న సాగర్ నీటి జలాలను సద్వినియో గించుకునేందుకు చర్యలు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండల కేంద్రంలో బి బి సి మైనర్ కాలువ ను సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. బిబిసి మైనర్ కాలువలో చెత్తాచెదారం, ఎత్తైన పిచ్చి చెట్లు పెరిగి సాగర్ జలాలు వృధాగా తండాలోకి, ప్లాట్లలోకి ప్రవహిస్తుందని అన్నారు. దీంతో తండావాసులకు, పరిసరాలలో నివాసముండే వారికి ఈగలు దోమలు ముసిరి అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. తక్షణమే కాలువకు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. కాలువను పరిశీలించిన వారిలో టిఆర్ఎస్ నాయకులు, బోనకల్ పిఏసిఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించే ప్రసక్తే లేదు



**పాలేరు, డిసెంబర్ 25,మహా:** జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించే ప్రసక్తే లేదని, ఆర్గాన్ పత్రిక ప్రతినిధి వీరభద్రానికి రక్షణ కల్పించాలని పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి మస్తాన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టు లపై మట్టి మాఫియా సభ్యుల దౌర్జన్యం ఖండిస్తూ.. రెవిన్యూ పోలీస్ మైనింగ్ యంత్రాంగాలు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కట్టుకసారంలో మట్టి మాఫియా కు అలవాటు పడిన ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి దందా కొనసాగించడం అట్టి వ్యక్తులు ఖమ్మం ఆర్గాన్ ప్రతినిధి వీరభద్రంపై ఎటువంటి సంబంధం లేకపోయినా విధి నిర్వహణలో ఉండగా ఫోన్ చేసి మరి కొండ్రు గంగా అలియాస్ కోండ్రు గంగాధర్ రావు అంతు చూస్తానంటూ కట్టు కాసారం మట్టి జోలికి వస్తే మట్టిలో కలిపేస్తా అంటూ బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడటం హేయమైన చర్యగా భావిస్తున్నాం. అట్టి నిందితులను విచారణ చేసి కఠినంగా శిక్షించాలని అతనిపై చర్యలు తీసుకోకపోతే మిగతా జర్నలిస్ట్ ల పరిస్థితి ఏమిటి అని ఆయన అన్నారు.